GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 సంచిక : 304 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ శనివారం 10.05.2025 పేజీలు : 3

## డిఫెన్స్ ఫండ్‌కు విరాళం ఇవ్వండి

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కోరిన సీఎం రేవంత్

**టి మీడియా, మే 9,హైదరాబాద్ బ్యూరో :**

భారత్– పాకిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.



పాక్ దుస్సాహసాలపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండగా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. ఇందుకోసం ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విరాళాన్ని ప్రకటించనున్నారు. మరోవైపు అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ముందుకు వచ్చి విరాళం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు.సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సైన్యానికి సంఘీభావంగా నిన్న సచివాలయం నుంచి ట్యాంక్ బండ్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు, యువత భారీగా పాల్గొన్నారు. పాకిస్థాన్ ఆగడాలకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, అమాయకులైన వారిని చంపిన ముష్కరులను, వారిని దన్నుగా ఉన్న పాక్ సైన్యానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. మన సైన్యంతో పెట్టుకుంటే పాకిస్థాన్ నాశనం తప్పదని ఆయన హెచ్చరించారు.

# రేషన్ డీలరు 'డీలా'





### ఏప్రిల్ నెలలో 40వేల క్వింటాళ తరుగు బస్తా బరువు నష్ట భారం

**తెలంగాణలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం ఇస్తుండటంతో తరుగు డీలరును డీలా పరుస్తోన్నది. రాష్ట్రవ్యాప్తంగా బియ్యం సరఫరా సమయంలోఏప్రిల్ నెలలో 40వేల క్వింటాళ తరుగు తరుగు వచ్చింది . క్వింటాల్ కు డీలరుకు ఇచ్చే రూ.140 కమీషన్ పోను అదనంగా డీలరు తరుగు కింద ఎదురు చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఏప్రిల్ 1నుంచి మూడు కోట్ల పదిలక్షల మంది లబ్దిదారులకు సన్నబియ్యంను చౌకధరల దుకాణం నుంచి సరఫరా చేస్తున్నారు. పౌరసరఫరాలశాఖ సరఫరా చేసే 50కిలోల బియ్యం బస్తాలో రెండు కిలోల తరుగు డీలరును తీవ్రంగా కలిచివేస్తున్నదిఅని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దొడ్డుబియ్యం సరఫరా చేయడంతో చాలా మంది వాటిని తీసుకోకపోవడంతో డీలర్లు బస్తాకు రెండు కిలోల తరుగును పెద్ద నష్టంగా భావించపోయేది. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో పేద మధ్యతరగతి ప్రజలు వచ్చి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఇదీ రేషన్ డీలర్లకు ఇబ్బందిగా మారింది.రాష్ట్రంలో 17256 రేషన్ షాపులకు ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి షరమామూలుగానే రెండు కిలోల తరుగుతో బియ్యం బస్తాను డీలర్కు వస్తుండటంతో ఒకింత ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలస్థాయి గిడ్డంగుల నుంచి వచ్చే బియ్యం బస్తాల్లో ఉంటున్న తరుగే దీనికి ప్రధాన కారణం. ఇదివరకైతే దొడ్డు బియ్యం విషయంలో అంతగా ఇబ్బంది పెట్టకపోయినా.. ఇప్పుడు సన్నబియ్యం కారణంగా "తరుగు"సమస్యాత్మకంగా మారిందని డీలర్లు**

**టి మీడియా, మే 9,హైదరాబాద్ బ్యూరో :**

#### బ్యాగుకు రెండు కిలోల తరుగు

పౌరసరఫరాల సంస్థ రేషన్ షాపుకు సరఫరా చేసే బస్తాలో 50 కిలోల బియ్యం ఉంటాయి. ఇందులో గోనె సంచి బరువును జతచేసి 50.580 కిలోల చొప్పున బియ్యం ఉండేలా తూకం వేసి డీలరుకు సరఫరా చేయాలి.ఒకటి, రెండు కిలోల చొప్పున కోత విధిస్తూ సంచులను సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో స్టేజి–1. స్టేజీ–2 గిడ్డంగుల నుంచే ఈ విధంగా తరుగుతో బియ్యం రావడం ఆనవాయితీగా మారింది. ఇప్పుడు సన్నబియ్యం విషయంలో కూడా అదే తంతును కొనసాగిస్తుండటంతో డీలర్లు ఇబ్బంది పడుతున్నారు. మండలస్థాయి గిడ్డంగులున్న చోట వే బ్రిడ్జిలు అందుబాటులో లేకపోవడం కలిసొస్తోందన్న వాదనలు లేకపోలేదు.ఎలక్ట్రానిక్ కాంటాలపై తూకం వేసి సరఫరా చేయాల్సి ఉన్నా దాన్ని విస్మరిస్తున్నారని. బయట వేబ్రిడ్జిలపై బియ్యం లారీలు తూకం వేసి పంపిస్తున్నారన్న విమర్శలున్నాయి. గోదాం నిర్వాహకులకు అడిగితే.. ఇప్పుడు. అప్పుడు సర్దుబాటు చేస్తామంటూ కాలయాపన చేస్తూ ఆవిషయాన్ని విస్మరిస్తూ వాపోతున్నారు. ఇప్పుడు.. ఇబ్బందికరం.. గతంలో దొడ్డు బియ్యం సరఫరా సమయంలో తరుగు విషయమై అడిగినా పట్టించుకునేవారు లేకపోవడం, స్పందించి సహకరించేవారు లేకపోవడంతో చాలామంది రేషన్డీలర్లు మిన్నకుండిపోయారు. కొందరు బయట లభించిన దొడ్డుబియ్యం కొనుగోలుచేసి తరుగు బోటును పూడ్చుకున్నారు. ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. సన్నబియ్యం దాదాపు ప్రతీ లబ్దిదారుడు తీసుకుంటున్నాడు. విక్రయాలకి ఎవరూ ముందుకురావడం లేదు. ఫలితంగా వచ్చే చోటును పూడ్చుకోవడం డీలర్లకు అంత సులభం కాదు.

లబ్దిదారుల ప్రయోజనార్థం ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణి ప్రారంభించిన ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద పాత పద్ధతి పునరావృతం అవుతుండటంతో డీలరకు ఇబ్బంది కలుగుతోంది. డీలరు కూడా శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు ఆలోచిస్తే ఇక సన్నబియ్యం గొప్పలు తిప్పలుపెట్టడం ఖాయం. తరుగు కోతకు ఇంకా అనుకోకుండా ఏదైనా బస్తాకు రంధ్రం పడితే మరింత ఎక్కువ బియ్యం డీలరు నష్టపోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి పకడ్బందీగా తూకం వేసి ఎలాంటి తరుగు లేకుండా డీలర్లకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలిఅనికొరుతున్నారు.

# దేశవ్యాప్తంగా హై అలర్ట్

### త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

### సీఎంలతో పరిస్థితిపై ఆరా

**టి మీడియా, మే 9,ఢిల్లీ :**



పాకిస్థాన్‌తో సైనిక ఘర్షణలు కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ త్రివిధ దళాల అధిపతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్? నాథ్ సింగ్, భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాల్గొన్నారు. సరిహద్దులోని తాజా పరిస్థితిని మోదీ సమీక్షించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ సరిహద్దు రాష్ట్రాలు రాజస్థాన్, పంజాబ్ ముఖ్యమంత్రులతో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దులో పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో సైన్యం మెరుపుదాడులు నిర్వహించిన మరుసటిరోజు దాయాది దేశం ఉనికిని చాటుకునేందుకు కుట్రలకు తెరలేపిన విషయం తెలిసిందే.

ముందస్తు చర్యలు మరోవైపు పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ముందస్తు చర్యలు చేపట్టాయి. వేడుకల్లో బాణసంచా, డ్రోన్ల వాడకంపై గుజరాత్ సర్కార్ నిషేధం విధించింది. పంజాబ్‌లో ఔట్‌డోర్‌లో ఇన్వర్టర్లు, జనరేటర్లు, ఇతర పవర్ బ్యాకప్ వస్తువుల వాడకంపై ఆంక్షలు అమలు చేస్తున్నారు. గుజరాత్ సీఎం భూపేంద్రపటేల్?తో ప్రధాని మోదీ మాట్లాడారు. ఉరి సెక్టార్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పర్యటించి భద్రతను సమీక్షించారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతపెంపుపై త్రిపుర సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

#### పాకిస్థాన్‌కు చావు దెబ్బ

ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం జరిపిన దాడులతో చావుదెబ్బ తిన్న పాకిస్థాన్, తన ఉనికి కాపాడునే ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా భారత సరిహద్దు రాష్ట్రాల్లోని జనావాసాలే లక్ష్యంగా దాడులు చేస్తోంది. దీనితో ఆయా రాష్ట్రాలు భద్రతా చర్యలను సమీక్షించాయి.

#### జమ్మూకశ్మీర్ ఉరిలో లెఫ్టినెంట్ గవర్నర్ పర్యటన

జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉరిలో పర్యటించారు. భద్రతాదళాలతో ఆయన సమావేశమయ్యారు. సరిహద్దు వెంట పరిస్థితులను సమీక్షించారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న నివాస ప్రాంతాలను పాకిస్థాన్ సేనలు టార్గెట్ చేశాయి. దీనితో పెద్దఎత్తున జరిపిన షెల్లింగ్‌తో పలు నివాసాలు, దుకాణాలు, ఇతర భవనాలు దెబ్బతిన్నాయి. వాటిని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పరిశీలించారు.

#### రాజస్థాన్ బాణాసంచా విక్రయంపై నిషేధం

రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ భద్రతా చర్యలను సమీక్షించారు. సరిహద్దు జిల్లాల్లో తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ, తగిన ఏర్పాట్లు చేయాలని రాజస్థాన్ సీఎం శర్మ అధికారులను ఆదేశించారు. బాణసంచా విక్రయాలపై నిషేధం విధించారు. సమీపంలోని ఠాణాల్లో డ్రోన్లు డిపాజిట్ చేయాలని డ్రోన్ ఆపరేటర్లకు సూచించారు. సూర్యాస్తమం తర్వాత మార్కెట్లు మూసివేయాలని ఆదేశించారు. విద్యుత్ దీపాలు కనపడకుండా ద్వారాలు, కిటికీలు మూసివేయాలని సరిహద్దు జిల్లాల ప్రజలకు సూచించారు.

#### పంజాబ్‌లో 'పవర్ బ్యాకప్‌ల'పై నిషేధం

పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన పంజాబ్ రాష్ట్రం కూడా ముందస్తు చర్యలు చేపట్టింది. మొహాలి జిల్లాలో సూర్యాస్తమం నుంచి సూర్యోదయం వరకు సినిమా హాళ్లు, షాపింగ్ మాళ్లు మూసి ఉంచాలని జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీచేసింది. ఔట్ డోర్‌లో లైట్లు, బిల్ బోర్డులు, వీధిదీపాల కోసం ఇన్వర్టర్లు, జనరేటర్లు, ఇతర పవర్ బ్యాకప్ వస్తువుల వాడకంపై నిషేధం విధించారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని మొహాలీ జిల్లా యంత్రాంగం స్పష్టంచేసింది. అత్యవసరమైతే తప్ప సాయంత్రం తర్వాత ప్రజలెవరూ కూడా ఇళ్ల నుంచి బయటికి రావొద్దని సూచించారు.

#### గుజరాత్‌లో భద్రత కట్టుదిట్టం

గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. సరిహద్దులో ఉన్న జిల్లాల్లో తీసుకున్న భద్రతాచర్యలపై ఆరా తీశారు. సమస్యాత్మక జిల్లాల్లో చేపట్టిన చర్యలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు.

#### మహారాష్ట్రలో ఉన్నతాధికారుల సెలవులు రద్దు

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య, విపత్తు నిర్వహణ, ఇతర కీలక విభాగాలకు చెందిన ఉన్నతాధికారుల సెలవులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించటంతోపాటు జిల్లా కేంద్రాల్లో వార్ రూములను ఏర్పాటు చేయాలన్నారు.

#### త్రిపురలో భద్రత పెంపు

త్రిపుర సీఎం మానిక్ షా అగర్తలాలోని తన నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతా చర్యలపై పెంపుపై చర్చించారు. ఈ సమావేశంలో త్రిపుర హొంశాఖతోపాటు బీఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

#### ఆర్థిక, ఆరోగ్య శాఖల సమీక్షలు

మరోవైపు సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక, ఆరోగ్య శాఖలు వరుస సమావేశాలు నిర్వహించాయి. ఆయా శాఖల ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రులు నిర్మలాసీతారామన్, జేపీ నడ్డా భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు తదితర అంశాలపై చర్చించారు.

# రెచ్చిపోయి చిత్తు అయిన పాకిస్థాన్..

### 8 క్షిపణులు, 16 డ్రోన్లు ధ్వంసం

### పాక్ కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి

**టి మీడియా, మే 9,ఢిల్లీ :**



గురువారం(మే 08) రాత్రి, భారతదేశంలోని అనేక ప్రదేశాలలో పాకిస్తాన్ పెద్ద దాడి చేయడానికి ప్రయత్నించింది. అయితే, భారత సైన్యం దానిని సకాలంలో తిప్పికొట్టింది. జమ్మూలోని విమానాశ్రయం, రైల్వే స్టేషన్‌తో పాటు, రాజస్థాన్‌లోని పఠాన్‌కోట్, జైసల్మేర్‌లలో పాకిస్తాన్ తన దుష్ట కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రయత్నించింది. అయితే, పాకిస్తాన్ చర్యకు ప్రతిస్పందనగా, పాకిస్తాన్‌కు చెందిన 3 ఫైటర్ జెట్లను బారత్ కూల్చివేసింది. ఇందులో ఒకటి ఖ-16, రెండు జేఖ-17లు సహా మొత్తం 5 విమానాలు ఉన్నాయి.అంతకుముందు, పాకిస్తాన్ భారతదేశంలోని అనేక ప్రదేశాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది. అయితే, భారతదేశం ూ400 రక్షణ వ్యవస్థ దాని దుష్ట ఉద్దేశాలను భగ్నం చేసింది. పాకిస్తాన్ కు చెందిన ఒక ఖ-16, రెండుయుద్ధ విమానాలతో పాటు 8 క్షిపణులు, 16 డ్రోన్లను భారత్ ధ్వంసం చేసినట్లు సమాచారం.అంతకుముందు, 15 భారతీయ నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నం విఫలమైన కొన్ని గంటల తర్వాత పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. రాత్రి 9 గంటలకు కొద్దిసేపటి ముందు, జమ్మూలో పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అప్పుడు, సైరన్లు మోగడం ప్రారంభించాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కాలంలోని అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.పరిస్థితి మరింత దిగజారడంతో, నగరంలోని అనేక ప్రాంతాల్లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. దీంతో స్థానికులు తమ స్నేహితులు, బంధువులను సంప్రదించడానికి ప్రయత్నించారు. జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాలలో ఎక్కువ భాగం ఇప్పుడు అంధకారంలో ఉన్నాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, గురుదాస్‌పూర్‌లలో పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న మరొక రాష్ట్రమైన రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా బ్లాక్అవుట్ ప్రకటించారు.

# ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్

### అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని

**టి మీడియా, మే 9,ఢిల్లీ:**

పాకిస్థాన్ పన్నాగాలకు చెక్ పెట్టేందుకు భారత ఆర్మీ చీఫ్?కు కేంద్ర ప్రభుత్వం మరిన్ని అధికారులను కట్టబెట్టింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాకిస్థాన్?కు భారత్ చుక్కలు చూపించడంతో దాయాది దేశం మరో కుతంత్రానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాక్ ఎత్తులను చిత్తు చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.



#### సిద్ధంగా ఉండాలని సూచన

అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీలోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది కేంద్రం. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది.

అయితే ఇప్పటి వరకు టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది పలు సందర్భాల్లో యుద్ధాల్లో పాల్గొన్నారు. 1962, 1965, 1971ల్లో జరిగిన యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవ కార్యక్రమాలు చేశారు. ఇటీవల కేరళలో వరదలు వచ్చిన సేవలు అందించిన మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారే.

#### ధోనీ, సచిన్, అనురాగ్

ఆ జాబితాలో మోహన్ లాల్‌తోపాటు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, భారత మాజీ దిగ్గజం కపిల్ దేవ్, బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్, అథ్లెట్ అభినవ్ బింద్రా సహా పలువురు సెలబ్రిటీలు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. అయితే కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు క్యాంటీన్, మెడికల్, ఎల్‌టీ అలవెన్సులు అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం.

#### దాదాపు 50 వేల మంది!

టెరిటోరియల్ ఆర్మీ గురించి ఒక్క చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్ అని చెప్పవచ్చు. ఇందులోని వారికి అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఉంటుంది. వారంతా బయట తమ పనులు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు అలా ఉన్నట్లు సమాచారం. టెరిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు ఇప్పటికే శౌర్య, విశిష్ఠ పురస్కారాలను కూడా అందుకున్నారు.

# జమ్ము కశ్మీర్‌లో కాల్పుల మోత

### డ్రోన్ దాడులకు పాక్ యత్నం



**టి మీడియా, మే 9,ఢిల్లీ:**జమ్ము కశ్మీర్‌లో కాల్పుల మోత డ్రోన్ దాడులకు పాక్ యత్నం పలు ప్రాంతాల్లో మోగిన సైరన్లు సాంబా సెక్టార్‌లో పాక్ డ్రోన్ల కూల్చివేత జమ్మూలో డ్రోన్ పేల్చివేసిన భారత సైన్యం పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయన్న ఒమర్ అబ్దుల్లా ౹ భారత్ పాక్ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత – చీకటి పడడంతో కాల్పులకు తెగబడుతున్న పాక్ – యూరీ, కుప్వారా, పూంఛ్, నౌగామ్ సెక్టార్లలో కాల్పులకు తెగబడుతున్న పాక్ బలగాలు – జైసల్మేర్, యూరీలో మోగిన సైరన్లు, బ్లాక్ అవుట్ – పాక్ కాల్పులను తిప్పికొడుతున్న భారత బలగాలు – జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దులో హై అలర్ట్.భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. దీనిపై భారత ఆర్మీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఉధంపూర్, సాంబా, జమ్ము, అఖ్నూర్, నగ్రోటా, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పాక్ దాడి చేసిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది. జైసల్మేర్‌లోనూ డ్రోన్లతో పాక్ చేసిన దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. (రాత్రి 9.35 కిఅందిన వార్త)

## ముగ్గురు మంత్రులున్నా చేసింది సున్నా

3లో..

## ఎమర్జెన్సీ పవర్స్ వాడేయండి

# విద్యార్థులపై తగ్గనున్న ఆర్థిక భారం

- ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటేనే సాధ్యం

**టి మీడియా, మే 9,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరం (2025-2026) ఇంజినీరింగ్?తో పాటు ఇతర వృత్తివిద్యా కాలేజీలకు భారీగా ఫీజులు పెంచరాదని ప్రభుత్వం భావిస్తోంది. కొన్ని ఇంజినీరింగ్ కాలేజీల్లో 35 నుంచి 65 శాతం వరకు ఫీజులు పెరగనున్నాయి. వచ్చే మూడేళ్ల బ్లాక్ పీరియడ్ (2025-2028)కు కొత్త ఫీజులను ఖరారు చేసేందుకు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) కాలేజీల యాజమాన్యాలతో గత మార్చిలో విచారణ (హియరింగ్) నిర్వహించిన సంగతి తెలిసిందే.ఒకట్రెండు ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధులు తప్ప మిగిలిన కాలేజీలన్నీ కమిటీ ఖరారు చేసిన రుసుములకు అంగీకరిస్తూ సంతకాలు చేశాయి. అయితే అనేక ప్రైవేట్ పాఠశాలల ఫీజులతో పోల్చుకుంటే ఇంజినీరింగ్ కళాశాలలకు తక్కువ రుసుములున్నా ఒకేసారి పెంచడం వల్ల విమర్శలొస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఇటీవల టీఏఎఫ్ఆర్సీ ఛైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఇతర టీఏఎఫ్ఆర్సీ అధికారులతో సమావేశమయ్యారు. తాజాగా మంగళవారం శ్రీదేవసేన



మరోసారి భేటీ అయ్యారు. 10 నుంచి 30, అంతకంటే ఎక్కువ శాతం ఫీజులు ఎన్ని కాలేజీల్లో పెరిగాయి, దానివల్ల బోధనా రుసుముల పేరిట ఎంత ఆర్థికభారం పడుతుంది, వంటి అంశాలపై అధికారులు గణాంకాల సహితంగా చర్చించినట్లు తెలుస్తోంది.

**లా కాలేజీల్లోనూ ఫీజు తగ్గింపు**

ఇంజినీరింగ్‌తో పాటు న్యాయవిద్య కళాశాలలు (లా కాలేజీలు) కొన్నింటికి ఎక్కువ ఫీజులున్నాయని, వాటిని కొంత హేతుబద్ధీకరించాలని టీఏఎఫ్ఆర్సీ ఛైర్మన్‌కు విద్యాశాఖ అధికారులు సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో కొన్ని కాలేజీలకు కొంతశాతం మేర కోతపెట్టే దిశగా కమిటీ కసరత్తు చేస్తోంది. ఆ ప్రక్రియ పూర్తయితే తుది సమావేశం నిర్వహించనున్నారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపితే, నిర్ణయాంతరం విద్యాశాఖ కార్యదర్శి కొత్త ఫీజులపై జీవో జారీ చేస్తారు. ఈ నెల 11న ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడించేందుకు జేఎన్‌టీయూహెచ్ సన్నద్ధమవుతోంది. ఆ తర్వాత కౌన్సెలింగ్ ప్రారంభించి కన్వీనర్ కోటా సీట్లు భర్తీ చేస్తారు. అప్పటికి కొత్త రుసుములపై జీవో జారీచేయాల్సి ఉంది.

**అధికారం ప్రభుత్వానికి ఉంది**

మరోవైపు ప్రైవేటు ఇంజినీరింగ్, ఇతర కాలేజీల్లో సీట్ల పెంపుతో పాటు కోర్సుల విలీనంపై నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానికే ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుంటుందని వివరించింది. సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి కాలేజీలు చేసుకున్న అభ్యర్థనకు ప్రభుత్వ తిరస్కరణ సబబేనని తేల్చి చెప్పింది. గత ఏడాది నుంచి ప్రైవేటు కాలేజీలు ఇదే అంశంపై కోర్టును ఆశ్రయించగా, మూడోసారీ హైకోర్టులో చుక్కెదురైంది. ఏఐసీటీఈ, జేఎన్‌టీయూ ఆమోదం మేరకు సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి సర్కార్? అనుమతించకుండా వాటి దరఖాస్తులను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ మల్లారెడ్డి, ఎంజీఆర్, సీఎంఆర్, కేఎంఆర్, మర్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, మారుతి తదితర కాలేజీలు 10 వరకూ పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు.

## జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**



విధులు నిర్వహిస్తూ అనారోగ్యం, తదితర కారణాలతో దివంగతులు అయిన జర్నలిస్టుల కుటుంబాలకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ప్రెస్ అకాడమీ మంజూరి చేసిన ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. శుక్రవారం హైదరాబాదులోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాల కు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చెక్కులను, ప్రతినెల 3000 రూపాయల చొప్పున పెన్షన్, ఒకటి నుండి పదవ తరగతి లోపు విద్యాభ్యాసం చేసే పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు 1000 రూపాయల చొప్పున చెల్లించే ఉత్తర్వులను అందజేశారు. ఈ చెక్కులు అందుకున్న వారిలో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం శ్రీనివాసచారి, నారాయణపేట జిల్లా జర్నలిస్టులు యాదగిరి మహేష్ ,రాఘవేందర్, భూత్పూర్ మండలం రాములు , పెద్ద కొత్తపల్లి మండలం ఇస్మాయిల్, , గద్వాల కు చెందిన సుగేంద్రనాథ్, మానవపాడుకు చెందిన స్వాములు కుటుంబ సభ్యులు ఉన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచడంతోపాటు.. అమరులైన జర్నలిస్టుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి చెప్పారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో దివంగతులు అయిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ అకాడమీ నుండి ఆర్థిక సహాయం అందేందుకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టనివ్వకుండా దరఖాస్తు పత్రాలను రాసిన మొదలు, ఆర్థిక సహాయం అందే దాకా కృషి చేసిన టియుడబ్ల్యూజే - ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడు కు దివంగతులైన జర్నలిస్టుల కుటుంబ సభ్యులు, ఉమ్మడి జిల్లా ఐజేయు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, వనపర్తి జిల్లా ఐజేయు నాయకులు బి. రాజు, విజయ్, రవికాంత్, మన్యం, వేముల తిరుపతయ్య, సూరంపల్లి గోపాల్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, నాయకులు రఘు గడప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్, విఠోబా , నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం వెంకటస్వామి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దిశ బ్యూరో ఇన్చార్జ్ సి నరసింహులు, భూత్పూర్ జర్నలిస్టు నాయకుడు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

- మీడియా అకాడమీ చైర్మన్‌కు వినతి

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ మీడియా ఆకాడమి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విలువలతో కూడిన జర్నలిజం వైపు అడుగులు వేసేందుకు జర్నలిస్టులకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో వనపర్తి జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు వనపర్తి జిల్లా నాయకులు బి. రాజు, విజయ్, రవికాంత్, మన్యం, వేముల తిరుపతయ్య, సూరం పల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సదస్సులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**



జూన్ 2 నుండి అన్ని మండలాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, తహాశీల్దార్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహాసీల్దార్లతో సమీక్ష స్నావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మే 5 నుండి పైలెట్ ప్రాజెక్టుగా గోపాల్ పేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అందువల్ల రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఎంపిక చేసుకోవడం, రెవిన్యూ సదస్సుకు తీసుకువెళ్లాల్సిన రికార్డులు అన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని, ఆర్డీఓ లాగిన్ నుండి కలెక్టర్ లాగిన్ కు పంపించాల్సిందిగా ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించే నాటికి ధరణి లాగిన్ లో పెండింగ ఉంచుకోవద్దని సూచించారు. భూ భారతి చట్టంలో ఉన్న నిబంధనలు, ధరణిలో పరిష్కారం కానీ సమస్యలు భూ భారతి ద్వారా ఎలా పరిష్కరించవచ్చు, అందుకు గల భూ భారతిలో చట్టంలో ఉన్న నిబంధనల పై తహాశీల్దార్లకు ఒక్కో అంశం వారిగా అవగాహన కల్పించారు.అదేవిధంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన గోపాల్ పేట రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కారానికి ఉన్న అవకాశాలు, ఎదురైన సమస్యల పై తహసిల్దార్ పాండు ద్వారా తహసీల్దార్లకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహశీల్దార్లు పాల్గొన్నారు.




## అగ్నివీర్ జవాన్ వీరమరణం

- చొరబాటుదారులను అడ్డుకునే ప్రయత్నంలో

**టి మీడియా, మే 9, జమ్మూకశ్మీర్ :**

ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ (24) జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు. శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయిలకు మురళి నాయక్ ఒక్కరే సంతానం. జవాన్ మురళీ నాయక్ మృతితో, కల్లితండాలో అతని ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో విషాదఛాయలు అలుముకున్నాయి.

**ఐదుగురు చొరబాటుదారులను హతమార్చి**


మురళీ నాయక్ 2022 సంవత్సరం అక్టోబర్‌లో అగ్నివీర్‌కు సెలెక్ట్ అయ్యారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్‌లో విధులు నిర్వహించేవాడు. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్ బార్డర్‌లో విధులు నిర్వహిస్తుండగా, గురువారం రాత్రి చొరబాటుదారులను అడ్డుకునే క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ ఐదుగురు చొరబాటుదారులను హతమార్చారు. అక్కడ జరిగిన ఎదురు కాల్పుల్లో మురళీ నాయక్ వీరమరణం పొందారు.

**మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలి**

భారతసైన్యంలో సేవలందిస్తూ పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మురళి నాయక్ అమరుడవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. సంతాపం వ్యక్తం చేశారు. మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మే9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, నరేష్ రెడ్డి,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమార్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు .



## మహిళా ఆర్థికాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మే 12,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా పొదుపు సంఘాల సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ పొదుపు సంఘం నకు 20 లక్షలు, సరోజిని మహిళా పొదుపు సంఘం నకు 18 లక్షలు, తిరుపతి పొదుపు సంఘం నకు 17 లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణ పత్రాలను ఎమ్మెల్యే పొదుపు సంఘం సభ్యులకు అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమని, మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉండి కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. తద్వారా వారి కుటుంబాలే కాక, రాష్ట్రం, దేశం ఆర్థికాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, పొదుపు సంఘాల సభ్యులు ఎం.పద్మ, అపర్ణ, దుర్గా దేవి, అంజలి, అన్నపూర్ణ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్రమహాసభలు

- జూన్ 21,22 తేదీల్లో
- ఆహ్వాన సంఘం ఎన్నిక
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

**టీ మీడియా, మే9,ఖమ్మం :**

ఆర్టీసీ కార్మికోద్యమాల చరిత్రలో ఐక్య పోరాటాలకు వారధి,సమరశీల పోరాటాలకు సారధి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆర్టీసీ కార్మిక వర్గానికి సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం లోని మంచికంటి సమావేశ మందిరంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభల సన్నాహక ఆహ్వాన సంఘం సమావేశం జరిగింది.సమావేశంలో ముఖ్య అతిథిగా పాలడుగు భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ,ఉద్యమాల ఖిల్లా ఖమ్మంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ మహాసభలు జరపాలని నిర్ణయించడం అభినందనీయం అన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉద్యమానికి ఖమ్మం జిల్లాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.45 సంవత్సరాల తర్వాత మరలా ఖమ్మంలో మహాసభలు జరుగుతున్నాయని,ఈ మహాసభలు కార్మిక పోరాటాల రూపకల్పనలో మైలురాయిగా నిలవాలన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ లో స్థానిక గుర్తింపు సంఘం గా రాష్ట్ర వ్యాప్త పని పరిస్థితులకు భిన్నంగా పనిచేసి కార్మికులందరి అభిమానం పొందిందన్నారు. ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ మహాసభల ఆహ్వాన సంఘాన్ని ప్రతిపాదిస్తూ,ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,కోశాధికారిగా ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య లను ప్రతిపాదిస్తూ ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులను నియమించుకుందామని మిగతా కార్యవర్గాన్ని సిఐటియు సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకుందామని ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్,కళ్యాణం వెంకటేశ్వరరావు ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,ఏఐఆర్ టిడబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రం,ప్రజా సంఘాల నాయకులు పిట్టల రవి,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ సహాయ కార్యదర్శి కుడుదుల వెంకన్న,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో అధ్యక్ష,కార్యదర్శులు పగిళ్లపల్లి నరసింహారావు,గుగ్గిళ్ళ రోశయ్య నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,మహమ్మద్ గౌస్ పాషా,సరిత,రామలక్ష్మి,బుడిగెం శ్రీను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సైనికులకు రైతులకు తోడ్పాటు అందిద్దాం

- పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**

జై జవాన్, జై కిసాన్ జైహింద్. ఈ రోజు దేశాన్ని కాపాడుతున్న సైనికులకు, రైతులకు తోడ్పాటు అందిద్దాం అని వనపర్తి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, మన దేశం పైకి దండెత్తిన పాకిస్తాన్ ముష్కరుల దాడులను విజయవంతంగా తిప్పి కొడుతున్న భారత జవానులకు సలాం కొడుతూ, వారు చేస్తున్న విరోచిత పోరాటానికి మద్దతునిస్తూ , వారికి మద్దతు పలకాలని పిలుపునిస్తున్నామని, మనము నేరుగా యుద్ధం చేయలేకపోయినా, మన సైనికులకు వారి అవసరాల నిమిత్తం ఎన్. డి .ఎఫ్ ఫండ్ ద్వారా ఎవరికి తోచిన విధంగా వారు బ్యాంకు డి. డీ ద్వారా సహాయం చేసి మన దేశభక్తిని నిరూపించుకుందామని, ఇది మన కు లభించిన సువర్ణ అవకాశమని ఎన్నో సహాయాలు, దానాలు చేసే దానకర్ణులు ఈ సహాయనిధికి పంపితే దేశానికి మేలు జరుగుతుందని, మొదట ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తమ జీతం ద్వారా పంపాలని, వ్యాపారస్తులు మిగతా వారు కూడా తమకు తోచిన విధంగా పిఎం వెబ్సైట్ లోని నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు అకౌంట్ నెంబర్ 110 84 23 97 99 %బా.దీ.×% ఢిల్లీ బ్రాంచ్ కు పంపవచ్చు అని, ఇది నెట్(గూగుల్) ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి ముందుకు వచ్చిన వారు సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కృష్ణయ్య, కురుమూర్తి, రవి, శివకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## మా టార్గెట్ పాక్ పౌరులు కాదు

- ఆ దేశ ప్రార్ధనా మందిరాలపై దాడి జరగలేదు
- కల్నల్ సోఫియా ఖురేషీ

**టి మీడియా, మే 9,ఢిల్లీ :**

ఆపరేషన్ సింధూర్‌పై కీలక ప్రెస్‌మీట్ నిర్వహించింది భారత విదేశాంగ శాఖ.ఎల్ ఓ సి వెంబడి నిరంతరం పాక్ ఉల్లంఘనలకు పాల్పడి సామాన్య పౌరులపై కాల్పులు జరుపుతోందని కల్నల్ సోఫియా ఖురేషీ వెల్లడించారు. నిన్న రాత్రి పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులకు తెగబడిందన్నారు. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా పాక్ ఆర్మీ దాడులు చేసిందని.. టర్కీ డ్రోన్లతో అటాక్ చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామని చెప్పారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని, అనేక డ్రోన్లను కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో కూల్చేశామని వివరించారు. భారత్ ప్రతిదాడిలో పాక్‌కు తీవ్ర నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. పౌరవిమానాలను కవచంగా ఉపయోగించుకొని పాక్ ఆర్మీ దాడి చేస్తోందని కల్నల్ సోఫియా ఖురేషీ అన్నారు. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయని చెప్పారు. భారత్ వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోందని.. ఎయిర్‌స్పేస్ మూసేశామని పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని చెప్పారు.

భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడిందన్నారు వింగ్ కమాండర్ వోమికా సింగ్. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 ప్రాంతాలపై డ్రోన్ దాడులు చేశారని., 300-400 డ్రోన్లతో దాడులు చేసేందుకు ప్రయత్నించారని వివరించారు. భద్రతా దళాలు వీటిలో చాలావరకు నిర్వీర్యం చేశాయని వెల్లడించారు. ప్రతిదాడిగా పాక్‌లోని 4 ప్రాంతాలపై భారత్ డ్రోన్లతో దాడి చేసిందన్నారు. పాక్ తన ఎయిర్‌స్పేస్‌ను మూసివేయలేదని.. పౌర విమానాలను పాక్ కవచంలా వాడుకుంటోందని చెప్పారు. మరోవైపు 'ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో పాక్ తప్పుడు ప్రచారం తీవ్రంగా చేస్తోందన్నారు కల్నల్ సోఫియా ఖురేషి. ప్రార్థన మందిరాలపై దాడి చేయలేదని పాక్ చెప్పడం అబద్ధం.. ప్రపంచాన్ని మోసం చేసేందుకు పాక్ ప్రయత్నిస్తోందని తెలిపారు. మతం రంగు పూసేందుకు పాక్ ప్రయత్నిస్తోంది. సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కుటిలయత్నాలు చేస్తోంది. కర్తార్‌పూర్ కారిడార్ మూసేశాం. పూంఛ్‌లోని స్కూల్‌పై పాక్ దాడిలో ఇద్దరు విద్యార్థుల మృతి చెందారు. స్కూల్ సిబ్బంది, నన్స్ అందరూ దాక్కున్నారు. దాడి సమయంలో స్కూల్ మూసేసి ఉంది. ఇక గురుద్వారాలు, గుడులు, కాన్వెంట్లు లక్ష్యంగా పాక్ ఆర్మీ దాడులకు తెగబడిందని' ఆమె చెప్పారు.

# వివిధ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### నూతన దంపతులకు ఆశీర్వదం

**టీ మీడియా, మే 9, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గం గోపాల్పేట మండల కేంద్రంలో దంత వైద్యులు జోషిరావు, స్వర్ణ దీపిక లు నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్యశాలను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే ఇలాంటి వైద్యశాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఉన్నత చదువులు చదివి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్య దంపతులను ఇద్దరిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి , గోపాల్పేట మండల కేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్న , కొంకి వెంకటేష్ , పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి , పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి , ఆంజనేయులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన దంపతులకు ఆశీర్వదం**

వనపర్తి నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు మీ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అక్షింతలు వేసి తూడి మేఘా రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్



చందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య మాజీ కౌన్సిలర్స్ నక్క రాములు రవి యాదవ్ మధు గౌడ్ యాదయ్య చుక్క రాజు చీర్ల రాములు చీర్ల అంజి రామ్ రెడ్డి రఘు యాదవ్ ఇర్ఫాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉన్నత చదువులతోనే ఉత్తమ గుర్తింపు**

ఉన్నతమైన చదువులతోనే విద్యార్థులకు ఉత్తమ గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు సంబంధించి పదవ తరగతి పరీక్షలలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన శాలువాలతో సన్మానించారు. పెబ్బేరు మండలంలోని ఎంజెపి ఉన్నత పాఠశాలకు చెందిన అనూషను, పెబ్బేర్ మోడల్ స్కూల్ చెందిన ఝాన్సీ రాణిని, కంచిరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రామచందర్ ను, రంగాపురం ఉన్నత పాఠశాలకు చెందిన రజియా బేగం ను సూగురు ఉన్నత పాఠశాలకు చెందిన శ్రావణిని, పెబ్బేరు కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయానికి చెందిన ఐశ్వర్య ను, పెబ్బేరు ఉన్నత పాఠశాలకు చెందిన నవ్యను, అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన హసీమ బేగం ను, యాపర్ల ఉన్నత పాఠశాలకు చెందిన శివానిని, పెబ్బేరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్వప్నను, నరేష్ ను మేనకను, ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఉన్నతమైన భవిష్యత్తు మార్గాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ప్రారంభం**

పెబ్బేరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జోగులాంబ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ ఇండస్ట్రీస్ లో వ్యవసాయ ఉపకారణమైన వరి కోత యంత్రాలు, రోటవేటర్, కల్టివేటర్, డ్రోన్ పిచికారి యంత్రాలు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాల్ లాంటి అనేక రకాల ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. నంద్యాలకు చెందిన కొండారెడ్డి, గద్వాలకు చెందిన దేవేందర్ రెడ్డి, మహబూబ్నగర్ కు చెందిన మహేశ్వర్ రెడ్డి, విజయ భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి లు కలిసి సంయుక్తంగా ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఇండస్ట్రీస్లో అన్నదాతలకు కావలసిన అన్ని రకాల యంత్రాలను పనిముట్లను అందుబాటులో ఉంటాయని నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలు ఈ ఇండస్ట్రీషను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యేలు సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట్రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, రాజశేఖర్, రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు పాల్గొన్నారు.



## 3 గంటల ముందే రండి

- శంషాబాద్ ఎయిర్పోర్ట్ అధికారుల సూచన

**టి మీడియా, మే 9,హైదరాబాద్ బ్యూరో :**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో ఎయిర్పోర్టుకి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. ఎయిర్పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి జోధ్పూర్, శ్రీనగర్, అమృత్సర్, చండీగఢ్, రాజ్కోట్ వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేశారు. మరోవైపు శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్తో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టింది. ఈ ఘటన అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.



## కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- మంత్రి పొన్నం ప్రభాకర్

**టి మీడియా, మే 9, కామారెడ్డి:**

విధి నిర్వహణలో మరణించిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర రవాణా, బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ అంత్యక్రియల్లో పాల్గొనడానికి మంత్రి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, హింస మార్గాన్ని వీడనాడాలని ఆయన అన్నారు. మరణించిన శ్రీధర్ కుటుంబానికి రూ. 2.17 కోట్ల ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందజేయ బడుతుందని తెలిపారు. తొలుత శ్రీధర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని తెలిపారు. అనంతరం ఎంపీ సురేష్ షెట్కర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, శాసన సభ్యులు మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ లు పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత పోలీసు గౌరవ వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేహ్యాండ్ కమాండర్ ఆపరేషన్ రాఘవెందర్ రెడ్డి, ఓ ఎస్ డి దయానంద్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ శంకరయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పోలీసు, రెవిన్యూ, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్లో అగ్నిప్రమాదం

- భారీగా ఆస్తినష్టం

**టి మీడియా, మే 9,హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్లోని చందానగర్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ షాపింగ్ కాంప్లెక్స్లోని సెంట్రో చెప్పుల దుకాణంలో మంటలు అంటుకున్నాయి. నేమ్ బోర్డ్లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఏర్పడిన మంటలు దుకాణానికి అంటుకున్నాయి. మంటలు వేగంగా విస్తరిస్తూ భవనం అంతా వ్యాప్తించాయి. వీటితో పాటు పక్కనే ఉన్న ఆర్కే సిల్క్ షాపునకు విస్తరించాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పనిలో ఉన్నారు. రెండు అగ్నిమాపక యంత్రాలతో ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేస్తున్నారు. మంటలు భారీ ఎత్తున ఎగిసిపడుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో చందానగర్ - లింగంపల్లి మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. చందానగర్ నుంచి మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వరకు వాహనాలు నిలిచిపోయాయి. అసలే రద్దీ సమయం కావడం, దీనికి తోడు అగ్ని ప్రమాదం తోడవతంతో వాహనదారులు ఎటూ వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. మంటలు అంటుకున్న దుకాణం పక్కనే సంతాన సఫల్య కేంద్రం కూడా ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఇప్పటివరకు ప్రాణనష్టంపై ఎలాంటి సమాచారం లేదన్నారు. ఆస్తినష్టం భారీగా ఉంటుందని భావిస్తున్నారు. మంటలు అదుపులోకి వచ్చిన తరువాత విచారణ జరిపిన నష్టాన్ని అంచనా వేస్తామని పోలీసులు తెలిపారు. మరోవైపు గతంలో కూడా ఈ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో షోరూం పూర్తిగా కాలిపోయింది. గత సంవత్సరమే మరమ్మతులు చేసి మళ్లీ షోరూం ప్రారంభించారు. అంతలోనే మరోసారి మంటలు చెలరేగి షోరూం పూర్తిగా కాలిపోయింది.



## బీజేపీది వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదమే

### మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్రావు

### ఒకదేశం-ఒక ఎన్నికపై అవగాహన

**టి మీడియా, మే 9,ఖమ్మం:**దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశ జీడీపీలో 2శాతం మేర ఖర్చు తగ్గుతుందని, తద్వారా దేశ ప్రజల సంక్షేమానికి, ఆకలి తీర్చడానికి అవకాశం దక్కుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్రావు అన్నారు. ఖమ్మం జిల్లాలోని హెూటల్ కోణార్క్లో వన్ నేషన్%-%వన్ ఎలక్షన్ అనే అంశంపై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ మీద ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, ఒకేసారి ఎన్నికలు జరిగే ప్రభుత్వం కూలిపోతే ఎలా అని కొందరు.. గెలిచిన వారు చనిపోతే ఎలా అని మరికొందరు ప్రశ్నిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు తప్ప అందులో వాస్తవం ఎంత అనేది ప్రజలు గుర్తించాలని కోరారు. నియంతృత్వ శైలితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అహింసను ప్రేరేపిస్తూ పబ్బం గడుపుతుందని, లెఫ్ట్ పార్టీలకు దేశ ప్రజలు ఇప్పటికే మంగళం పాడారని, తెలంగాణ వ్యాప్తంగా ఒక సీటుకి పరిమితం చేసి కమ్యూనిస్టులను లెఫ్ట్ చేశారని ఎద్దేవా చేశారు. ఇక రైట్వేలో ముందుకు పోతున్నది ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి జెండా రెపరెపలాడటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్తో పాటు భారత ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మదర్సాల్లో తలదాచుకున్న పాక్ మద్దతుదారులను, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా తెలంగాణలో నివసిస్తున్న వారిని రాష్ట్ర పొలిమేరలు దాటించినప్పుడు మాత్రమే దేశానికి మద్దతు ఇచ్చినవారవుతారని పేర్కొన్నారు. దేశంలో ఉగ్రవాదం పెల్లుబుకుతోందని, అహింసో పరమో ధర్మ అనే నినాదాన్ని ఒంటపట్టించుకున్న దేశ ప్రభుత్వం పొరుగు దేశాలు హింసకు ప్రేరేపిస్తే చూస్తూ ఊర్కోబోవని, మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనమన్నారు. పహల్గాంలో పురుషుల బట్టలు తొలగించి నిర్ధారించుకొని మరీ మారణ హెూమాన్ని సృష్టించిన ఉగ్రవాదులు, మహిళల సిందూరాన్ని తుడిచామని సంతోషించారని, దానికి ప్రతీకారంగా ఇద్దరు మహిళా అధికారుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్ను ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై తిరుగుబావుట ఎగురవేసి దేశ సత్తా చాటిన ఆర్మీకి అభినందనలు తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు దేవకి వాసుదేవరావు, సన్నే ఉదయ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, పుల్లారావు యాదవ్, తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు, నున్న రవికుమార్, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందా సరస్వతి తదితరులు పాల్గొన్నారు




## ఎమర్జెన్సీ పవర్స్ వాడేయండి

### -రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

**టి మీడియా, మే 9,ఢిల్లీ:** భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం కీలక ఆదేశాలు ఇచ్చింది. యుద్ధ పరిస్థితుల్లో వాడే అత్యవసర అధికారాలను వాడాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు హెూంశాఖ ఈ మేరకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. 1968 నాటి పౌర రక్షణ నిబంధనల ప్రకారం అత్యవసర అధికారాలను ఉపయోగించాలని కేంద్రం రాష్ట్రాలను కోరింది. ముఖ్యంగా దాడులు లేదా అంతరాయాల ముప్పు ఉన్న సందర్భాలలో ఈ ఆదేశంతో అధికారులు వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, అత్యవసర కొనుగోళ్లు చేయడానికి వీలవుతుంది. 1968 నాటి పౌర రక్షణ నియమాలలోని సెక్షన్ 11ని అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ప్రధాన కార్యదర్శులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు కేంద్ర హెూంశాఖ ఇవాళ లేఖ రాసింది. ఈ అధికారాల వల్ల ప్రజలను, ఆస్తులను రక్షించడానికి అవసరమైన అత్యవసర చర్యలు తీసుకోవచ్చు. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితిలో విద్యుత్, నీరు, ఆసుపత్రులు, కమ్యూనికేషన్ వంటి ముఖ్యమైన సేవలు సజావుగా కొనసాగేలా ఏ చర్య అయినా తీసుకోవచ్చు. అలాగే కేంద్రం నుంచి అనుమతుల కోసం వేచి ఉండకుండా సాధారణ ప్రక్రియను పక్కనబెట్టి పౌర రక్షణకు అవసరమైన పరికరాలు లేదా సేవలను నేరుగా కొనుగోలు చేసేందుకు వీలు కల్పిస్తోంది. సైనిక దాడి, ఉగ్రవాద దాడి జరిగినా లేదా సాధారణ జీవితానికి అంతరాయం కలిగించే ఏ చర్య అయినా రాష్ట్రాలు వేగంగా చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది.






## చంద్రబాబు పిలుపు

### 16 కుటుంబాలను దత్తత

**టి మీడియా, మే 9,అనంతపురం :** సీఎం చంద్రబాబు పర్యటనతో 16 బంగారు కుటుంబాలకు భవిష్యత్తు కల్పించడానికి మార్గదర్శులు ముందుకొచ్చారు. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురంలో హంద్రీనీవా పనుల పురోగతిని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఛాయాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో గ్రామస్తులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. గ్రామంలో పీ4 కార్యక్రమంలో 96 బంగారు కుటుంబాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సీఎం చంద్రబాబుకు చెప్పారు.

**15 కుటుంబాలు దత్తత**

ఈ గ్రామంలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకోడానికి మార్గదర్శులు ముందుకు రావాలని చంద్రబాబు కోరడంతో సుజలాం పవన విద్యుత్ సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చి 15 కుటుంబాలను దత్తత తీసుకుంటామని చెప్పారు. బంగారు కుటుంబాల్లోని ఒకరు వేదిక మీదకు రావాలని సీఎం పిలవడంతో పార్వతి అనే మహిళ వేదికపైకి వచ్చారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి, ఎలాంటి సహాయం కావాలని ఆ మహిళను సీఎం చంద్రబాబు అడగగా తనకు నలుగురు పిల్లలని, భర్త బాలుకు విద్యుదాఘాతంతో మిద్దెపైనుంచి కిందపడి ఛాతీ ఎముకలు విరగడంతో బరువు పనులు చేయవద్దని వైద్యులు చెప్పారని ఆమె సీఎంకు చెప్పారు. పిల్లలతో పాటు, భర్తను పోషిస్తున్న భార్యకు ఆసరా: తమకు భూమి లేదని, రైతుల వద్దకు కూలీకి వెళ్లి నలుగురు పిల్లలతో పాటు, భర్తను పోషిస్తున్నానని పార్వతి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సీఎం ఈ కుటుంబాన్ని ఎవరు దత్తత తీసుకుంటారని అడగ్గా, సిప్లాన్ సంస్థ యజమాని అనంతయ్య ముందుకు వచ్చారు. పార్వతి భర్తకు తన కంపెనీలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగంతో పాటు, నలుగురు పిల్లలు ఎంతవరకు చదివితే అంతవరకు చిదివిస్తానని, వారి పెళ్లిళ్ల బాధ్యత కూడా తీసుకుంటానని మార్గదర్శి అనంతయ్య చెప్పారు. సీఎం పిలుపుతో 16 కుటుంబాలకు అన్నివిధాలా ఆసరా లభించినట్లైంది. సుజలాన్, సిప్లా సంస్థల ప్రతినిధులను సీఎం చంద్రబాబు శాలువతో సత్కరించి అభినందించారు.

# ముగ్గురు మంత్రులున్నా, చేసింది సున్నా

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పండి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టి మీడియా, మే 9,ఖమ్మం:** ఎన్నికల్లో గెలిచేందుకు భట్టి ప్రజలకు తప్పుడు హామీలిచ్చారు.. బాండ్ పేపర్లు రాసి దేవుని గుడిలో పెట్టి ఎన్నికల్లో గెలిచిన భట్టి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. బాండ్ పేపర్ల హామీలు ఏడాది దాటిన కని పించడం లేదు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా చేసింది శూన్యం. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడం సి గ్గుచేటు' అని బీఆర్ఎస్ వర్కింగ్ఎసిడెంట్ కేటీఆర్అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి కాంస్య విగ్రహావిష్కరణకు చీఫ్ గెస్ట్ గా హాజరై మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు విని రాష్ట్ర ప్రజలంతా మోసపోయారని, ఇప్పుడిప్పు డేప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ఢిల్లీ వెళ్తే దొంగల్లా చూస్తున్నారన్నరేవంతు.. దొంగను దొంగలా చూడకపోతే ఎలా చూస్తా రని విమర్శించారు. ఉన్న పథకాలను ఎత్తి వే స్తున్న ప్రభుత్వం కొత్త స్కీంలను ఎలా అమలు చేస్తుంది. కేసీఆర్ కిట్, రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్ పెంపు ఇలా ఎన్నో పథకాలు ఆగిపోయా యి. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి అధికార మిస్తే ప్రజల్లో ఎలాంటి మార్పు వచ్చిందో గమ నించాలి. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులుకడితే ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ నీళ్లు నెత్తిన చల్లుకున్నారే తప్ప.. చుక్క నీరివ్వ లేదు. కాంగ్రెస్ మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయాం.. ఐదేండ్లు దీని ఫలితం అను భవించాల్సిందే. రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల్లో కాంగ్రెస్ కు దిమ్మతిరిగే షాక్ ఇవాలి.. ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వ వ్యతిరేకత చాటాలి. భద్రాచలంలో ఎమ్మెల్యే ఎన్నికకు ఉప ఎన్నిక తప్పదు. గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్దంగాఉండాలి. ఎప్పటికి తెలంగాణ ప్రజ లకు గులాబీ పార్టీనే అండ ఉంటుంది.' అని కేటీఆర్ అన్నారు

